మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :04 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 08-06-2025 పేజీలు :8 వెల : 3 రూ


### తెలంగాణలో కేబినెట్ విస్తరణకు

# హైకమాండ్ గ్రీన్ సిగ్నల్



తెలంగాణలో కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ముగ్గురు కొత్తవారికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు ఆమోదం లభించింది. కాగా ఈ ముగ్గురు ఎవరన్న విషయంపై తాజాగా క్లారిటీ వచ్చింది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రిగా అవకాశం లభించింది. అలానే.. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిలకు కూడా కేబినెట్‌లో బెర్త్ ఖరారైంది. మాల, మాదిగ, ముదిరాజ్ సామాజికవర్గాల నుంచి ఒక్కోక్కరికి అవకాశం కల్పించారు. ఆదివారం ముగ్గురు నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# సోనియా గాంధీకి అస్వస్థత..

## సిమ్లాలోని ఐజీఎంసీ ఆస్పత్రికి తరలింపు..!



కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. సిమ్లాలో ప్రియాంకాగాంధీ కుటుంబంతో కలిసి వేసవి సెలవులు గడిపేందుకు వెళ్లిన సోనియా ఆరోగ్యం క్షిణించింది. దీంతో సిమ్లాలోని ఇందిరగాంధీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ఆమెకు చికిత్సను అందిస్తున్నారు. సీనియర్ వైద్యులు సోనియాకు %వీ=×% పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోగ్యం సిమ్లాలో క్షీణించింది. శనివారం(జూన్ 07) ఆమెను ఇందిరా గాంధీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (ఐజిఎంసి)లో చేర్పించారు, అక్కడ ఆమెకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్యులు ఇసిజి, ఎంఆర్ఐ వంటి పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం, మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెబుతున్నారు. సోనియా గాంధీ తన సెలవులను గడపడానికి సోమవారం సిమ్లా చేరుకున్నారు. ఆమె ఛరాబ్రాలోని తన కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రైవేట్ నివాసంలో ఉంటున్నారు. కానీ ఆమె ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడంతో ఆమెను ఐజిఎంసికి తీసుకువచ్చారు. సోనియా గాంధీని ఐజీఎంసీలోని ప్రత్యేక వార్డులో చేర్చారు. ఆమెకు %వీ=×% స్కాన్ రేడియాలజీ విభాగంలో జరిగింది. ఆసుపత్రి యంత్రాంగం ఆమె పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు (మీడియా) నరేష్ చౌహాన్ మాట్లాడుతూ, సోనియా గాంధీకి కొన్ని స్వల్ప ఆరోగ్య సమస్యలు ఉన్నందున సాధారణ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకువచ్చామని, ఆందోళన చెందడానికి ఏమీ లేదని, ఆమె పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఈ సంఘటన తర్వాత, సిమ్లాలో రాజకీయ కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా స్వయంగా ఐజిఎంసికి చేరుకుని సోనియా గాంధీ ఆరోగ్యం గురించి ఆరా తీశారు. దీనితో పాటు, రాష్ట్ర ఆరోగ్య మంత్రి కూడా ఆసుపత్రికి చేరుకుని నేరుగా రేడియాలజీ విభాగానికి వెళ్లారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు కూడా తన రెండు రోజుల ఉనా పర్యటనను రద్దు చేసుకుని సిమ్లాకు బయలుదేరారు. సోనియా గాంధీ సంరక్షణ కోసం అవసరమైన ప్రతి వైద్య సదుపాయాన్ని అందుబాటులో ఉంచినట్లు ఆసుపత్రి వర్గాల తెలిపాయి.

మరోవైపు ఆసుపత్రి ప్రాంగణంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వీవీఐపీల కదలిక కారణంగా సాధారణ ప్రజల కదలికలపై ఆంక్షలు విధించారు. కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు ప్రస్తుతం సోనియా గాంధీ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితిని పరిశీలిస్తే, ఐజిఎంసి వైద్యుల ప్రత్యేక బృందం సోనియా గాంధీని నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. ఆమె ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ త్వరలో అందే అవకాశం ఉంది.

# కొత్త నేతలతో పాత నేతల లొల్లి..

## సీఎం రేవంత్ ఇంటికి మీనాక్షి



అక్కడ నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు.. ఇక్కడ క్యాడర్‌లో కన్ఫ్యూజన్. కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. వీటికి పరిష్కారం వెతకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరేలా కార్యాచరణ రూపొందించాలన్నారామె. గత పదిరోజులుగా తెలంగాణలో మకాం వేశారు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఉమ్మడి జిల్లాలకు కొంతమంది అబ్జర్వర్స్‌ను నియమించి.. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంతనాలు జరిపారు. వారి సమస్యలను, సూచనలను నోట్ చేసుకున్నారు.


# నిరుద్యోగులకు శుభవార్త..

అమరావతి, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఇకపై యేటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం (జూన్ 6) ఉండవల్లిలోని ఆయన నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌లపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే చరిత్రలో తొలిసారి అత్యధికంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు.

2లో




# దేశం మేలు కోరే ప్రతిపక్ష నాయకుడు కావాలి:




ప్రధాని నరేంద్ర మోదీ జి-7 సదస్సుకు ఆహ్వానించలేదంటూ అవాస్తవాలను కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కెనడాలో జరగనున్న జి-7 సదస్సుకు ప్రధానికి ఆహ్వానం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుందన్నారు. అయితే కెనడా ప్రధాని మార్క్ జే కార్నీ%ో% నరేంద్ర మోదీకి వ్యక్తిగతంగా ఆహ్వానించిన విషయాన్ని కిషన్ రెడ్డి హైలెట్ చేశారు. భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని.. వస్తువులు తయారీ, పంపిణీలో ఒక ముఖ్యమైన దేశం కాబట్టి జి-7 సదస్సులో పాల్గొనడం అవసరం అని కెనడా ప్రధాని పేర్కొన్నట్లు తన ట్వీట్‌లో ప్రస్తావించారు. రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై ద్వేషంతో వ్యవహరించడమే కాకుండా, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఎలా ప్రవర్తించాలన్న విషయంపై రాహుల్ గాంధీకి స్పష్టత లేక నకిలీ వార్తలను సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ పట్ల ఆయనకున్న ద్వేషం.. దేశం పట్ల ద్వేషంగా మారిందన్నారు. భారత్ పురోగతి సాధించడం, అభివృద్ధి చెందడాన్ని రాహుల్ సహించలేకపోతున్నారని కిషన్ రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్నారు. దేశం పలు అంశాల్లో విఫలం అవ్వాలని ఆయన కోరుకుంటున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మునిగిపోయిందన్నారు కిషన్ రెడ్డి.

2లో

# రాజకీయాల కంటే రాష్ట్రమే ముఖ్యం..

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది బీఆర్ఎస్. మాజీమంత్రి హరీష్‌రావు ఈ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని లైవ్‌లో వివరాలు అందించారు. రాజకీయాల కంటే రాష్ట్రమే మాకు ముఖ్యమన్న హరీష్‌రావు.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఒక జీవధారం అని అన్నారు. బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకే ఆ ప్రాజెక్ట్‌కు మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. కాళేశ్వరంలోని ఒక బ్యారేజీలోని రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయాయని, దీన్ని అడ్డంపెట్టుకుని కాళేశ్వరం మొత్తం కుంగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని



ఆరోపించారు. తుమ్మిడిహట్టి దగ్గర నీళ్లు తక్కువగా ఉంటాయని, అందుకే మేడిగడ్డ దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టామన్నారు. కాళేశ్వరంలో మూడు ఆప్షన్లు ఉన్నాయి.. వర్షాలు బాగా %ూ=ూ% నుంచే నీళ్లు వస్తాయి.. ఎస్ఆర్ఎస్పీ, ఎల్లంపల్లికి

2లో

# సంపాదకీయం

తన కోపమే తన శత్రువు అని పెద్దలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయిన జగన్మోహన్‌రెడ్డి ఇటు ప్రజల పైన, అటు రాజకీయ ప్రత్యర్థులపైన పట్టరాని కోపంతో రగిలిపోతున్నారు. ఆగ్రహావేశాలతో తాను ఏమి చేస్తున్నానో కూడా ఆయన మరచిపోతున్నారు. 'జగనన్న ఉండగా నేరస్తులు అందరికీ పండగే' అన్న పథకాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నట్టుగా ఉంది. అలా అని అతడిని తెలివి తక్కువవాడిగా భావించడానికి కూడా లేదు. రాష్ట్రంలో రాజకీయాలను మరో లెవల్‌కు తీసుకు వెళ్లే పనిలో జగన్ బిజీగా ఉంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలిలో పేరు మోసిన ముగ్గురు నేరస్తులను పోలీసులు ఇటీవల నడిరోడ్డుపై చితకబాదారు. ఆ ముగ్గురూ దళితులు కావడంతో దొరకునా ఇటువంటి మహదావకాశం అన్నట్టుగా జగన్‌రెడ్డి ఆ ముగ్గురి కుటుంబాల పరామర్శకు వెళ్లారు. దీనిపై సామాన్య ప్రజల్లో ఆయనపై వ్యతిరేకత ఏర్పడింది. బాధితులు కరుడుగట్టిన నేరస్తులని తెలిసి కూడా పరామర్శకు పూనుకున్నారంటే... అందుకు జగన్‌రెడ్డి ఆలోచనలు, రాజకీయ ఎత్తుగడలు వేరే లెవల్లో ఉండటమే కారణం. సదరు నేరస్తులను పోలీసులు బహిరంగంగానే ప్రజల సమక్షంలో కొట్టడం చట్టరీత్యా నేరమే! ప్రజా కంటకులుగా మారిన నేరస్తులను బహిరంగంగా శిక్షించాలని గతంలో ప్రజలు కోరుకొనేవారు. అలా నేరస్తులను శిక్షించిన అధికారులకు బ్రహ్మరథం పట్టేవారు. ఈ కారణంగానే పలువురు పోలీసు అధికారులు నేరస్తుల పాలిట సింహస్వప్నంగా మారారు. అలాంటి అధికారుల ప్రేరణతో నిర్మించిన సినిమాలను కూడా ప్రజలు ఆదరించేవారు.

ఒకప్పుడు హైదరాబాద్‌లో కొత్త దాస్ అనే రౌడీ ఉండేవాడు. అతని ఆగడాలు మితిమీరడంతో పోలీసులు ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపారు. రెండు మూడు కేసులలో ప్రస్తుతం జైల్లో ఉన్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును ఒకప్పుడు ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పిలిచేవారు. కరుడుగట్టిన నేరస్తులను కాల్చి చంపిన చరిత్ర ఆయనది. ప్రస్తుతం వైసీపీ ప్రధాన నాయకులలో ఒకరిగా చలామణి అవుతున్న లేళ్ల అప్పిరెడ్డిని గుంటూరు జిల్లా ఎస్పీగా ఉన్నప్పుడు ఆయన జిల్లా బహిష్కరణ చేశారు. ఒకప్పుడు ఇలాంటి అధికారులను హీరోలుగా ప్రజలు అభిమానించేవారు. ఇప్పుడు రోజులు మారాయి. ప్రజల్లో హక్కుల పట్ల చైతన్యం వచ్చింది. ఇది గుర్తించినందునే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంపీ రఘురామ కృష్ణరాజును అర్ధరాత్రి పోలీసు కస్టడీలో అరికాళ్లు పగిలేలా కొట్టారు. ఇప్పుడు కాల క్రమంలో నేరస్తులకు, రాజకీయ నాయకులకు మధ్య తేడా అంతరించిపోతూ వస్తోంది. నేరస్తులకు అధికారం అందడంతో నిజాయితీగా పనిచేసిన పోలీసు అధికారులు కూడా తమ స్వభావాన్ని మార్చుకొని వారితో జత కట్టారు. ఈ మార్పు కారణంగానే పీఎస్ఆర్ ఆంజనేయులు ఇప్పుడు జైలు జీవితం గడపాల్సి వస్తోంది. ఒకప్పుడు నేరస్తుల భుజంపై చేయి వేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. ఇప్పుడు వారి చుట్టూ నేరస్తులే ఉంటున్నారు. జగన్‌రెడ్డి తెనాలి పర్యటనను ఈ నేపథ్యంలోనే చూడాలి. తన ఓటు బ్యాంకును స్థిరీకరించుకొనే పనిలో భాగంగా నేరస్తుల కుటుంబాల పరామర్శకు జగన్‌రెడ్డి బయలుదేరారు. అయితే అంతిమంగా అది మంచి చేస్తుందా?, చెడుచేస్తుందా? అంటే ఇప్పుడే చెప్పలేం.పులివెందుల మార్క్ రాజకీయాలు రాష్ట్రంలోకి ప్రవేశించిన తర్వాత సంఘ విద్రోహ శక్తులకు, నేరస్తులకు రాజకీయాల్లోకి ఎంట్రీ లభించింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మొదలైన ఈ సంస్కృతి ఇప్పుడు స్వైర విహారం చేస్తోంది. ఒకప్పుడు వైఎస్ రాజారెడ్డి పులివెందులలో చిన్నా చితకా నేరస్తులను చేరదీసి తన బలం పెంచుకున్నారు. క్రమంగా కడప జిల్లాపై కూడా అంతో ఇంతో పట్టు సాధించారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు రాజశేఖరరెడ్డి రాష్ట్ర రాజకీయాలలోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక బలమైన వర్గాన్ని తయారుచేసుకునేందుకు దౌర్జన్యాలకు పాల్పడే వారిని, హత్యా నేరాలకు పాల్పడే వారిని చేరదీశారు. రాజారెడ్డి ముఠా నాయకుడిగా జిల్లా స్థాయిలో విస్తరించగా, రాజశేఖరరెడ్డి రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకుడిగా ఎదిగారు. 'కడప పాలెగాళ్లు' పేరిట పౌర హక్కుల సంఘం వాళ్లు ప్రచురించిన పుస్తకంలో వైఎస్ కుటుంబం గురించి వివరించారు. రాజశేఖరరెడ్డి 1984లో పీసీసీ అధ్యక్షుడైన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో రౌడీ నేపథ్యం ఉన్న వారిని చేరదీసి 'కాంగ్రెస్ నాయకుడు' అనే హోదా ఇప్పించారు. అలాంటి వారందరికీ రాజశేఖరరెడ్డి ఆరాధ్య దైవం అయ్యారు. తనను నమ్మిన వాళ్ల కోసం రాజశేఖరరెడ్డి ఎంత దూరమైనా వెళతారు, మాట తప్పరు%–%మడమ తిప్పరు అని ప్రచారం చేయించుకున్నారు. ఈ ప్రచారం పతాక స్థాయికి చేరడంతో పులివెందుల మార్కు రాజకీయం వల్ల దీర్ఘకాలంలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలు గ్రహించలేకపోయారు.

## కొత్త నేతలతో పాత నేతల లొల్లి.. సీఎం రేవంత్ ఇంటికి మీనాక్షి

శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి ఆయనతో కీలక విషయాలను చర్చించారు. పదిరోజుల పాటు నేతలతో మాట్లాడిన విషయాలను వివరించారు. చాలా నియోజకవర్గాల్లో నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఆధిపత్యపోరుతో పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడుతున్నారని రేవంత్‌కు చెప్పారు మీనాక్షి. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ బలహీనంగా ఉందన్నారు నటరాజన్. ప్రభుత్వ పథకాలను నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారన్నారామె. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపాలని రేవంత్‌కు తెలిపారు మీనాక్షి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నిర్ణయించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయమన్నారు సీఎం రేవంత్.

## నిరుద్యోగులకు శుభవార్త..

డీఎస్సీ మొదటి రోజు పరీక్షలు ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ప్రశాంతంగా జరిగాయని అన్నారు. తొలిరోజు మొదటి విడతకు 88 శాతం, మధ్యాహ్నం విడతకు 86 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మిగతా పరీక్షలు కూడా సజావుగా జరిగేటట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో మోడల్ విద్య తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, ఉపాధ్యాయుల బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు.

మంత్రి లోకేష్ ఇంకా ఈ విధంగా మాట్లాడారు. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోని మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీ ఉండబోతుందని అన్నారు. వందశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోన చేపడామన్నారు. ఇంకా రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల వయసున్న వారిలో దాదాపు 81 లక్షల మంది నిరక్షరాస్యులుగా ఉన్నట్లు తెలిపారు. వయోజన విద్య కోసం ఇకపై మిషన్ మోడ్‌లో ప్రభుత్వం పనిచేయనున్నట్లు తెలిపారు.

ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మార్చిలో 3.95 లక్షల మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వహించగా.. వారిలో 3.53 లక్షల మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. స్కిల యాప్‌ను ఉన్నతీకరించి, పోర్టల్‌లో అభ్యర్థుల నమోదు, శిక్షణ, సామర్థ్య పరీక్ష, సర్టిఫికేషన్‌తోపాటు ఉద్యోగ ఖాళీల వివరాలను పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని అన్నారు. నైపుణ్య శిక్షణ అందించి ఇప్పటి వరకు 77,703 మందికి ఉద్యోగాలు కల్పించిట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈఓ గణేష్‌కుమార్ మంత్రికి వివరించారు. నైపుణ్యం యాప్ ద్వారా 6,83,052 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 6,45,163 మందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి.

### గుడిపూడి వెంకటేశ్వరరావు లయన్స్ క్లబ్ డిఎంటి కోఆర్డినేటర్

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 07:** తుంగతుర్తి పట్టణ కేంద్రంలోని రిటైర్డ్ టీచర్ విశ్రాంతి భవనంలో సోమవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేట లయన్స్ క్లబ్, తుంగతుర్తి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో నూతన లయన్స్ క్లబ్ మెంబర్షిప్ కోసం మండలంలోని ఆసక్తి గలవారు ,సమాజానికి సేవ చేయదలచిన వారు ఆధార్ కార్డ్ ,2 పాస్పోర్టు ఫోటోలతో, తుంగతుర్తి లయన్స్ క్లబ్ మెంబర్ విశ్రాంతి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు పాలవరపు సంతోష్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత పరీక్షల తో పాటు సూర్యాపేట లయన్స్ క్లబ్ లో ఆపరేషన్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని తుంగతుర్తి మండల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఉప్పుల రాజేంద్రప్రసాద్, జోన్ చైర్ పర్సన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, రీజనల్ చైర్ పర్సన్ కొండా సంతోష్ ,సభ్యులు పులుసు వెంకన్న ,ఓరుగంటి సుభాష్, ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దేశం మేలు కోరే ప్రతిపక్ష నాయకుడు కావాలి:

భారతదేశ ఎన్నికల ప్రక్రియ గురించి.. ఎలక్షన్ కమిషన్ పలు సార్లు క్లారిటీ ఇచ్చినా.. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తూ.. అవాస్తవాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. "దేశానికి%ౌ% అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే ప్రతిపక్షం, ప్రతిపక్ష నాయకుడు కావాలి" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజకీయాల కంటే రాష్ట్రమే ముఖ్యం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

రానప్పుడే మేడిగడ్డ నుంచి నీటిని పంప్ చేశామని పేర్కొన్నారు. కాళేశ్వరం నీళ్లు రాకుండానే పంట పండిందని ప్రభుత్వం చెబుతోంది.. కానీ కాళేశ్వరంలో అంతర్భాగమైన ప్రాజెక్టుల కింద పంటలు పండాయి. ఈ వ్యవస్థలన్నీ పని చేయడం వల్లే భారీ స్థాయిలో సాగు జరిగిందని, కాళేశ్వరం నీరు లేకుండానే భారీగా సాగు జరిగిందన్నది అవాస్తవమన్నారు.కాళేశ్వరం ద్వారా అనేక చెరువులు, చెక్ డ్యామ్‌లను నింపామని, కాళేశ్వరం ద్వారా 20 లక్షల 33 వేల ఎకరాలకు నీళ్లు అందించామని వివరించారు. దీనిపై కాంగ్రెస్ నేతలు అనేక రకాలుగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 2007లో ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని అప్పట్లో కాంగ్రెస్ చెప్పింది.. కానీ 8 ఏళ్లలో ప్రాజెక్టుకు అనుమతులు కూడా తీసుకురాలేదని ఆరోపించారు.


## ఇప్పటివరకు నాకు నచ్చిన నాయకులు ఇద్దరే ఇద్దరు

### ఒక్కరు ఎన్టీఆర్, మరొకరు కెసిఆర్
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** :అమెరికా పర్యటనలో భాగంగా సియాటిల్‌లోని డబ్ల్యూ ఏ టి ఏ మరియు డబ్ల్యూఏ టీ జి రెండు తెలంగాణా సంస్థలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు తెలంగాణ బిఆర్ఎస్ ప్రతినిధులకు సియాటిల్, వాషింగ్టన్‌కు ఘన స్వాగతం పలుకగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్రము ఉద్యమం నుండి పుట్టింది.
తెలంగాణ రాష్ట్రానికి మొట్ట మొదటి ముఖ్య మంత్రి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కావటం మన అదృష్టం.ఇప్పటి వరకు నాకు నచ్చిన నాయకులు ఇద్దరే ఇద్దరు.
ఒకరు మంచి విజన్ ఉన్న నాయకుడు ఎన్టీఆర్ ఇంకొకరు కేసీఆర్ కూడా మంచి విజన్ తోని రాష్ట్రాన్ని ఒక్క అభివృద్ధి పథం లోకి తీసుకోచ్చిందు
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి ఆలోచన తోని మంచి అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిందు,ఇక్కడ ఉన్న ఎన్నారై లు అందరు ఒక కమిట్మెంట్ ప్రకారం కలిసి పనిచేసుకోవాలి మన తెలంగాణ నుండి ఎవరు వచ్చిన వారికీ తగిన సౌకర్యాలు కలిపించి యూనిట్ గా కలిసి పనిచేసుకోవాలి అని పిలుపునిచ్చారు. స్వాగతం పలికిన వారిలో వంశీ రెడ్డి రాజేష్, సందీప్ భూషణం, గణేష్ వీరమనేని, మాణిక్యం టి మరియు ప్రదీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు శ్రీనివాస్ శ్వేత వివాహం తిరుమలగిరి బాలాజీ గార్డెన్స్ లో శనివారం వివాహం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షంతతో ఆశీర్వదించిన జనగాం జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, ఏల సుందర్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గడ్డం రాజు, మాజీ సర్పంచ్ వద్రే మధు, కూతాటి నర్సింహులు, దావుల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు సందీప్, సుధాకర్,బిక్షపతి, తదితరులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ఘన్పూర్ జూన్ 7 నమస్తే హైదరాబాద్ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే గొప్ప పండుగ బక్రీద్ అని త్యాగం, సహనం రెండూ బక్రీద్ ఇచ్చే సందేశాలని అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరిమణులకు బక్రీద్ (ఈద్ ఉల్ అదా) శుభాకాంక్షలు తెలిపారు.

ఉన్నదానిలోనే లేనివారికి కొంతైనా పంచాలని సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందని తెలిపారు. సహోదర భావాన్ని అంతా పంచుకోవాలని, కుల, మతాల వైషమ్యాలకు అతీతంగా అంతా కలిసి పండుగలు జరుపుకోవడం దేశ ఔన్నత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మానవ జాతికి ధాన గుణమే ఉత్తమ గుణమని, దానికంటే గొప్ప త్యాగనిరతి లేదని వెల్లడించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## అలరించిన నృత్య ప్రదర్శనలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం హంపీ థియేటర్ లో కళాకారులు భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి, అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అనంతరం శ్రీముఖి నృత్యాలయా నాట్యగురువు కుమారి మనస్విని కోసూరు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగ పూజ, గజవదాన బెడువే, జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో, కృష్ణం కలయసఖి, కృష్ణ శబ్దం అంశాలను శ్రీ మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హారిణి, దివ్య శ్రీ, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ శ్రీ, పూర్వీక, మాన్విత, హరి హర మొదలైన కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.



నమస్తే హైదరాబాద్ : దేవాదాయ శాఖలో ఇచ్చిన ప్రతి హామీని గత సంవత్సర కాలంలో నెరవేర్చినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఆయన సుడిగాలి పర్యటన జరిపారు. తొలుత కందుకూరు పట్టణ ప్రజల ఇలవేలుపు అంకమ్మతల్లి దేవాలయంలో మంత్రి ఆనం, ఎం ఎల్ ఎ ఇంటూరి నాగేశ్వరరావు తో కలసి శనివారం ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం అంకమ్మతల్లి దేవాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ కు భూమిపూజ చేశారు. అనంతరం ఆర్ టి సి ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ కు భూమిపూజ చేసి, నేరుగా చుండి గ్రామానికి చేరుకుని, చుండి నుండి కాకర్లపాలెం, చిన్నమ్మపాలెం, గాంధీ నగర్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. అక్కడ నుండి మాలకొండ కు చేరుకుని నూతనంగా నిర్మించ తలపెట్టిన దార్మిటరీ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం శ్రీ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నిత్య అన్నదాన ప్రసాదం పథకాన్ని స్వయంగా మంత్రి, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎం ఎల్ ఎ లతో కలసి పరిశీలించారు. భోజనం రుచి, శుద్ధి తదితరాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే భక్తులతో కలసి సైతం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందువల్లే గతంలో కంటే 30 శాతం అధికంగా భక్తులు దేవాలయాలను దర్శించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాల పునర్నిర్మాణానికి 500 కోట్లు వ్యయం చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే క్రమంలో ధూప దీప నైవేద్యాలకు పదివేల రూపాయలను ఇస్తున్నామన్నారు. అర్చకుల సంభావనను 15 వేలకు పెంచామన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండళ్లలో బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ వర్గాలకు చెందిన ఇద్దరు సభ్యుల్ని నియమించే విధంగా చట్ట సవరణ చేసామన్నారు. అలాగే వేదం చదివిన వారికి మూడు సంవత్సరాల పాటు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ సంభావన మంజూరు చేసామన్నారు. దీనివల్ల 6 వేల మంది వేద పండితులకు లబ్ది కలుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 6 – ఏ కేటగిరి లోని 148 ఆలయాలకు గాను 70 ఆలయాల్లో నిత్య అన్నదాన ప్రసాదం ప్రారంభించామన్నారు. ఇందులో మాలకొండ దేవస్థానం ఉన్నదన్నారు. వీలైనంత త్వరలో మిగిలిన వాటిలో ప్రారంభి%శీ%చిందేందుకు చర్యలను తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా దేవాలయాల పూజాధికాలలో అధికారుల ప్రమేయం ఉండకూడదనేది ప్రభుత్వ నిర్ణయమన్నారు. అంకమ్మతల్లి దేవాలయ పునః నిర్మాణ పనులు త్వరలో పూర్తి..ఆలయ నిర్వహణ కష్టమైన నేటి పరిస్థితుల్లో పట్టణ నడిబొడ్డున ఉన్న అంకమ్మ తల్లి దేవాలయ ఆవరణ స్థలాన్ని ఆదాయ మార్గంగా మార్చే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని పట్టణ పెద్దలు, ఎం ఎల్ ఎ ఆలోచన చేశారన్నారు. ఇందులో షాపులు నిర్వహించేవారు లీజుదారులే గాని హక్కుదారులు కాదన్నారు. హక్కుదారుగా కేవలం అంకమ్మ తల్లి అమ్మవారే ఉంటారని తెలిపారు. అమ్మవారికి నిత్య కైంకర్యాలతో పాటు ప్రతి సంవత్సరం జాతర నిర్వహించేందుకు అందరి అభిప్రాయాలు సేకరించి ఒక విధానం రూపొందిస్తామన్నారు. మాలకొండ అభివృద్ధి కి ప్రత్యేక చర్యలుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్మించిన అతిధి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులతో మాట్లాడారు. భోజనం రుచి గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఒకసారి 300 మంది భక్తులు భోజనం చేసే అవకాశాలు ఉన్నాయని, త్వరలో ఒకేసారి వేయి మంది భక్తులు భోజనం చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చర్యలు చేపడతామన్నారు.

## బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు



మేడిపల్లి ( నమస్తే హైదరాబాద్): త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈద్ అల్ అధా " ప్రార్థనలు నిర్వహించారు.ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు.హౌఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలే అన్నారం గౌడ్ సంఘ అధ్యక్షుడుగా కొండా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం పాలే అన్నారం గ్రామంలో గౌడ సంఘం సమావేశమై గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా కొండా నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గ్రామంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయం నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు కొండా ప్రభాకర్, బూర పుల్లయ్య, స్థానిక గౌడ సంఘ పెద్దలు, ప్రముఖులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ, నా యొక్క గౌడ సంఘ పెద్దలు నాపై పెట్టిన పెద్ద బాధ్యతను నేను ఒక సవాలుగా స్వీకరిస్తూ మన గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం పూర్తిగా నిర్మాణం అయ్యేంతవరకు శక్తి వంచన లేకుండా నా యొక్క శ్రేయ శక్తుల ప్రయత్నం చేసి నాకు అప్పజెప్పిన పనిని విజయవంతంగా చేయగలుగుతానని పూర్తి విశ్వాసంతో ఆ భగవంతుని యొక్క దీవెనలతో మరియు పెద్దలు యొక్క ఆశీర్వాదంతో మరియు గ్రామ ప్రజల యొక్క ప్రోత్సాహంతో నా గౌడ కులానికి చెందిన అన్నదమ్ములకు, గ్రామ పెద్దలకు, మంచి పేరు ప్రతిష్ట లు చేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నాని వారు అన్నారు.

## మామిడి.వరి. ఆముదం పంటల గురించి రైతులకు అవగాహన సదస్సు



నమస్తే హైదరాబాద్ : వీపనగండ్ల :భారత ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు "వికసిత్ కృషి సంకల్ప్ అబియాన్" అను కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలో వ్యవసాయ సహకార కార్యాలయం ముందర కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, "వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు", "ప్రభుత్వ సబ్సిడీలు" మొదలగు అంశాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ సురేష్ కుమార్ గారు, భారత వ్యవసాయ పరిశోధన మండలి – నూనె గింజల పరిశోధనం శాస్త్రవేత్త డా. జవహర్ భూమి ఆరోగ్యం గురించి, సమగ్ర వ్యవసాయం గురించి వివరించారు. పచ్చి రొట్ట పంటలైన జీలుగ, జనుము వాడకం గురించి, వివిధ ఉద్యాన మరియు వ్యవసాయ పంట లలో చేయవల్సిన యాజమాన్య చర్యలను వివరించారు. మామిడి, వరి, ఆముదం, పల్లి మొదలైన పంట ల సాగు లో నూతన యాజమాన్య మెలుకువలు వివరించారు. వీపనగండ్ల క్లస్టర్ ఉద్యాన శాస్త్రవేత్త, శ్రీ కృష్ణ పామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాల ను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి వ్యవసాయ శాఖ సబ్సిడీ ల గురించి వివరించారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి ఎంపిక బిఆర్ ఆక్స్ ఫోర్డ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : టి.నాగ బ్రహ్మం, పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి కందుకూరు మండల పరిధిలో మొత్తం 8మంది ఎంపికవ్వగా అందులో 5 మంది బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ విద్యార్థులైన డి.రక్షణ, కె .వేదశ్రీ, కె భావన,డి. నవదీప్ కుమార్ ,పి. విష్ణు ప్రసాద్ లు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గం లో పర్యటించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆయన తో పాటు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లు విద్యార్థినీ,విద్యార్థులను,
యాజమాన్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి "ఆనం"మాట్లాడుతూ.. కందుకూరు మండలంలో ప్రతిభ అవార్డ్స్ కు ఎంపికైన 8 మంది లో 5 మంది బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ విద్యార్థులు కావడం విశేషమని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాలలో చక్కటి విలువైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి బంగారు భవిష్యత్ కి బాటలు వేస్తూజిల్లా లోనే మంచి విద్యాసంస్థగా పేరు పొందుతున్న బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ విద్యాసంస్థల ను,కృషి చేస్తున్న యాజమాన్య సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాలభాస్కరరావు,బి.నరేంద్రబాబు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసిన, ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య & మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ. & బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి

నమస్తే హైదరాబాద్ : ఈరోజు వర్ధన్నపేట మండలంలోని , దమ్మన్నపేట గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమంలో వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య %�డ% మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ %డ% బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి లు విలేఖర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి , బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు





పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించి ముగ్గులు పోసినాం ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాగిడి శశిధర్ రెడ్డి,బక్కతట్ల లింగా రాజు,దుబ్బ ఎల్లయ్య,నూనె పద్మ,పోషంపెల్లి పూల,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్ల కొమురయ్య,టెంపుల్ డైరెక్టర్ నూతనగంటి రాజు,దొమ్మటి రాము గౌడ్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్న కన్నయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



నమస్తే హైదరాబాద్ : పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్న కన్నయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరుగగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించి వివాహా శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి & వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నమస్తే హైదరాబాద్ :
ఈ రోజు పర్వతగిరి మండలం, రోళ్ళకల్ గ్రామానికి చెందిన బానోత్ లక్ష్మి - చిన్న ఆలు నాయక్ ల ప్రథమ పుత్రుడు యగు చి. అనిల్ నాయక్ చి.ల.సౌ .ఉషారాణి ల స్వాహా గృహం నందు జరిగిన వివాహా కార్యక్రమానికి వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ల హాజరై నూతన వధవరులను ఆశ్వీరిదించి వివాహా శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.
ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్నగౌడ్,పర్వతగిరి మండల మహిళ నాయకురాలు తౌర్రీ పద్మ,నాయకులు మరుపట్ల



సాయికుమార్, వడ్డేపెల్లి ప్రకాశ్,దొమ్మటి రాము లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహా శుభాకాంక్షలు తెలిపారు.

## తనకల్లు నుండి ప్రతిభ పురస్కారానికి ఎంపిక అయిన ఆకుల తేజస్విని .

**- జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ ల నుండి అందుకోనున్న పురస్కారం**
**పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన - విద్యార్థిని ఆకుల తేజస్విని**




నమస్తే హైదరాబాద్ : తనకల్లు నుంచి ప్రతిభ పురస్కారానికి ఎంపికైన విద్యార్థిని ఆకుల,తేజస్విని. ఈనెల 9 సోమవారం సత్య సాయి జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్న ఆకుల తేజస్విని . పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600/570 మార్కులు సాధించినందుకు ప్రతిభ పురస్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆకుల తేజస్విని ని ఎంపిక చేయడం జరిగింది. సోమవారం కొత్తచెరువులోని ధర్మవరం రోడ్డు, మైలేపల్లి సమీపంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు జరిగే కార్యక్రమం లో సత్య సాయి జిల్లా జిల్లా కలెక్టర్, మంత్రి సవితమ్మ లు తేజస్వినికి పురస్కారం ప్రధానం చేయనున్నారు. ఈ సందర్బంగా విద్యార్థిని ఆకుల, తేజస్విని మాట్లాడుతూ తనను ప్రభుత్వం గుర్తించి ప్రతిభ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తన ప్రతిభకు కారణమైన అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు లోనూ మరింత బాధ్యతగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తనను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు రుణపడి ఉంటామన్నారు.ఈ సందర్భంగా తండ్రి ఆకుల నగేష్, తల్లి అనసూయమ్మ మాట్లాడుతూ ... కళాశాల అధ్యాపకులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచమని గ్రామ,తండావాలను కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


**రోళ్ళకళ్ళు, సాధ్యతండ, నల్లకుంట సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు**





నమస్తే హైదరాబాద్ : పర్వతగిరి మండల రోళ్ళకళ్ళు, సాధ్యతండ, సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.
పాఠశాలను సందర్శించి బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు మన ఊర్లో ఉన్న బడిని మనమే కాపాడుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు,నాయకులకు,అధ్యాపకులకు సూచించారు. ఈ విద్య సంవత్సరానికి సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను సిద్ధం చేశారన్నారు. గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,అధ్యాపకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీవారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిణ



నమస్తే హైదరాబాద్ : ఖాద్రీ కొండ స్తోత్రాద్రి గిరిప్రదక్షిణకు విచ్చేస్తున్న శ్రీ వారి భక్తాదులకు శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నుంచి 300 మందికి లేదా 400 మంది దాకా శ్రీవారి ప్రసాదాన్ని పంపిస్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి , ఉప కమిషనర్ శ్రీ వెండిదండి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం జరిగింది. ఈనెల 8వ తేదీన శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున యదావిధిగా శ్రీ వారి తూర్పు రాజగోపురం నుంచే మనం అంతా పాదయాత్రగా బయలుదేరి కుమ్మరవాండ్ల పల్లి గ్రామంలో కొండల లక్ష్మీ నరసింహ స్వామిగా వెలసిన కదిరికొండ వద్దకు చేరుకొని శ్రీ వారి కొండకి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి శ్రీ వారి ఆశీస్సులతో గోవింద నామ స్మరణతో స్తోత్రాద్రి కదిరి కొండ గిరిప్రదక్షిణ ప్రారంభిద్దాం.గమనిక:శ్రీ వారి ఆలయం వద్ద నుంచి పాదయాత్రగా వచ్చే భక్తులకు కుమ్మరవాండ్ల పల్లి శ్రీ రామ స్వామి ఆలయం వద్ద శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి ఆధ్వర్యంలో పానకం పంపిణీలి ఉంటుంది కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం.

## కోడెల అక్రమ రవాణాపై విచారణ జరిపించాలి

వేములవాడ, జూన్ 7 : కోడెల అక్రమ రవా ణా వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నాడు వారు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్‌ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి సుభాష్ నగర్‌లోని వధశాలకు ఆరు కోడెలు తీసుకరాగా, వీటిలో రెండిం టిని కాపాడామని, కోడెలు వధశాలకు తరలించిన వ్యవహారంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగుల సంతోష్ బాబు, గడప కిషోర్ రావు, నాగుల రాము గౌడ్, రేగుల రాజ్ కుమార్, లక్ష్మణ్, మైలారం శ్రీనివాస్, నందగిరి రాహుల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీకే ఈ బక్రీద్ పండుగ దీనిని ఈద్-ఉల్-ఆధా అంటారు





నమస్తే హైదరాబాద్ :
ఈద్గా వద్ద కు వచ్చిన అధికారులు పోలీసులు ముస్లిమ్స్ కి పండగ శుభాకాంక్షలు తెలిపినారు.
ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన చేసిన ముస్లిం సోదరులు, ముస్లింల మతపెద్ద ముఫ్తి మొహమ్మద్ గౌస్ ఉద్దీన్ గారు.
ఈ సందర్భంగా బక్రీద్ పండగ యొక్క విశిష్టతను వివరించారు.
ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే
ఈ బక్రీద్ పండుగ అంకితమైన త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటారు అని ఆయన అన్నారు.

బక్రీద్ పండుగ ప్రాముఖ్యత

ప్రవక్త ఇబ్రహీం త్యాగం

బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం దేవునికి విధేయత చూపడానికి, తన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధపడటం ద్వారా దేవుని ఆజ్ఞకు విధేయత చూపినందుకు గుర్తుగా జరుపుకుంటారు.

దైవ భక్తి

ఈ పండుగ దేవుని పట్ల భక్తిని,త్యాగం మరియు దాతృత్వాన్ని సూచిస్తుంది.

ఖుర్బానీ

బక్రీద్ పండగ సందర్భంగా ముస్లింలు మేకపోతులు,లేదా గొర్రె పొడేళ్ల ను ఖుర్బానీ చేస్తారు, అంటే దేవుని ఆజ్ఞను అనుసరించి బలి ఇస్తారు. ఈ ఖుర్బానీ చేసిన మాంసాన్ని పేదలకు పంపిణీ చేస్తారు.

దాతృత్వం

బక్రీద్ పండుగ దాతృత్వానికి కూడా ప్రసిద్ధి. పేదలకు,నిరుపేదలకు సహాయం చేయడం,వారికి ఆహారం అందించడం ద్వారా దాతృత్వాన్ని చాటుకుంటారు అని ముఫ్తి మొహమ్మద్ గౌసుద్దీన్ తెలిపారు.

స్నేహభావంతో

బంధువులు, స్నేహితులు, మిత్రులు అందరూ ఒకచోటకి వచ్చి ఒకరితో ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు.
ఈ కార్యక్రమంలో లిముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అజీజ్ పాషా,
ఎం ఏ అబ్దుల్ మజీద్ భాయ్,బాజీ ఉల్లా,ఎస్.కె మన్సూర్ అలీ, ఎస్.కె . బిక్కన్ సాబ్,ఎస్కే సైదా, రహమతుల్లా,జాంగిర్,సిరాజ్,రఫీ సలావుద్దీన్,మోహిన్,సద్దాం, సలీం బాబా,ఖయ్యుమ్,రసూల్,రహీం, మజీద్,నాగుల్ మీరా,రోహిత్,ఇమ్రాన్
తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



నమస్తే హైదరాబాద్ : జాంద్రపేట: చీరాల రూరల్ మండలంలోని జాంద్రపేట లో గల శ్రీ భవాని చారిటబుల్ ట్రస్ట్ వారు శనివారం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సజ్జా లీలావతి మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం పూర్వజన్మ సుకృత విశేషమని అన్నారు. 70 మందికి అన్నదాన%శీ% చేశారు. ఈ కార్యక్రమంలో పుష్పవల్లి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు, డాక్టర్ సజ్జ కమల్నాథ్ కార్తీక్, గుత్తి పరంజ్యోతి, విశ్రాంత ఉపాధ్యాయులు బట్ట బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఉత్తమ్ దంపతులు

నమస్తే హైదరాబాద్ : బక్రీద్ పర్వదినం సందర్భంగా గౌరవ హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే – తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మమ్మ గార్లు ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.
బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని, ప్రవక్త బోధనలు మానవాళికి నాడు, నేడు, ఏనాడైనా ఆచరణీయం,అనుసరణీయం అని, ప్రేమ,శాంతి,సహనం,దయ,కరుణ, సత్యం గురించి ఉద్భోదించారని చెప్పారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.
బక్రీద్ పర్వదినం సందర్భంగా మరొకసారి తెలంగాణ ముస్లిం సోదర సోదరీమణులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా బక్రీద్ పర్వదినం జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. గౌ.శ్రీ, కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.
తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు.
ఉత్తమ్ పద్మావతి కోదాడ శాసన సభ్యులు





## ఈద్గా దర్గాలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న మానవాళిని జాగృతపరిచి మనలోని త్యాగనిరతిని చాటి చెప్పేది బక్రీద్

### తెలుగుదేశం యువ నాయకుడు గౌరీ అమర్నాథ్



నమస్తే హైదరాబాద్ :
చీరాల: చీరాల సాల్మన్ సెంటర్ నందు నవాబుపేటలోని బక్రీద్ సందర్భంగా ఈద్గా దర్గాలో ప్రార్ధన కార్యక్రమంలో చీరాల టిడిపి ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య తనయుడు చీరాల తెలుగుదేశం యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీదు శుభాకాంక్షలు తెలియజేసిన ఫోరం ఫర్ ఆర్టీఐ




నమస్తే హైదరాబాద్ : ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీదు శుభాకాంక్షలు తెలియజేసిన ఫోరం ఫర్ ఆర్టీఐ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ అందరం ఒక్కటిగా కులమతాలకు అతీతంగా భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెపుతూన్న భారతదేశ పౌరులుగా అందరం కలసిమెలసి ఉండాలని ముస్లిం సోదర,సోదరీమణులకి బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫోరం ఫర్ అర్.టీ.ఐ. జాతీయ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి చంద్రమోహన్,జాతీయ ఉపాధ్యక్షులు మట్టా ప్రసాద్,జాతీయ కార్యదర్శి బి.బి.వి.నరసింహారావు,జాతీయ ఉపకార్యదర్శి అజయ్ ప్రసన్న,జాతీయ ట్రజరర్ మొగలి వెంకట రమణ మరియు ఫోరం ఫర్ అర్.టీ.ఐ. జాతీయ కమిటీ వివిధ విభాగాలలో ప్రజాస్వామ్యబద్ధముగా ప్రజాసేవ చేస్తున్న,రాష్ట్రవిభాగ కమిటీలు,జిల్లాస్తాయి కమిటీలనుండి గ్రామస్తాయి కమిటీ అందరూ ముస్లిం సోదర,సోదరీమణులకి బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సమావేశములో జాతీయ కార్యదర్శి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాగం గురించి ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకోవాలని, న్యాయబద్ధముగా ప్రజలకు సమాచార హక్కుచట్టం గురించి,మానవ హక్కులగురించి,ప్రజలందరికి అవగాహన కల్పించాలని తెలియచేసారు, చంద్రమోహన్ మాట్లాడుతూ నీతి,నిజాయితీగా ప్రజలకు చట్టాలు పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి: బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్. త్యాగబుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని బక్రీద్ సందర్భంగా కోరుకుంటున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## బక్రీద్ పండుగ వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** టి. నాగ బ్రహ్మం కందుకూరు ,పట్టణంలోని పెద్ద మసీదు ఈద్గాలో బక్రీద్ పండు గను ముస్లింసోదరులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదులలో నమాజును నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా హిందూవులు ముస్లిం సోదరులను శుభాకాంక్షలు తెలియజేశారు.


## రాష్ట్ర ర్యాంకులతో" అక్షర కాలేజ్" ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన.. కళాశాల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు



**నమస్తే హైదరాబాద్ :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఇంప్రూమెంట్, సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో పామూరు పట్టణానికి చెందిన" అక్షర జూనియర్ కాలేజ్ "రాష్ట్ర ర్యాంకులతో ప్రభంజనం సృష్టించిందని కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కదిరి బాబు రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదలైన జూనియర్ ఇంప్రూవ్మెంట్ పరీక్ష ఫలితాలలో సాధించిన విద్యార్థులు రాష్ట్ర 2 వ ర్యాంక్ సాధించిన విద్యార్థి నల్లబోతుల లక్ష్మీ ప్రణవి 467 /470 ,మితికల ప్రవీణ 465/470, కదిరి పూజిత 465/470, పోతల నాగమణి 465/470, కె అంజన్ సాయికుమార్ 464/470 రాష్ట్ర మరియు జిల్లాస్థాయి టాపర్ గా నిలిచారు . విద్యార్థులకు కదిరి బాబు రంగారావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## వైభవంగా నారసింహుడి కి ప్రత్యేక పూజలు



**నమస్తే హైదరాబాద్ :**
మండల కేంద్రంలోని కాలనీలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సందర్భంగా అర్చనలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయమే ఆలయంలో స్వామి వారి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకా లు, అలంకరణలు, పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ దేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్స వ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలం కరించి వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు వైభవంగా జరిపారు. పూజల అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లని చలువలతో నిండిన బక్రీద్

### బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు




**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలో పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దవడుగూరు ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని ముస్లిం సోదరులు తెలిపారు. ఈ పండుగ త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మానవతా విలువలను పరిరక్షిస్తూ, అన్నదమ్ముల్లా మమకారంతో జీవించే సమాజాన్ని నిర్మించేందుకు బక్రీద్ మార్గనిర్దేశం చేస్తుంది. మన పెద్దవడుగూరు లోని ప్రతి ఇంట్లో ఆనందం అల్లేసి, ప్రతి రైతు పంటలు బాగా పండాలన్న ఆశతో, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మతాలకు, సాంప్రదాయాలకు అందరూ గౌరవం ఇచ్చే పెద్దవడుగూరు మట్టిలో ఈ పండుగ సామరస్యానికి, సౌహార్దానికి ప్రతీకగా నిలవాలి. పెద్దవడుగూరు మండలంలోని ప్రజలుశాంతిగా, చల్లగా పాడి పంటలతో కళకలలాడుతూ బక్రీద్ జరుపుకోవాలని అకాంక్షిస్తూమని తెలిపారు.

## దుండగల దుశ్చర్య వల్ల అగ్నికి ఆహుతైన చెరుకు తోట

### రైతును పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :**
మండలంలోని మేడిమాకులపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు చెరుకు తోట అగ్నికి ఆహుతి కావడం జరిగింది. బాధిత రైతు హరిజన కంబగిరి రాముడు తెలిపిన వివరాల మేరకు చేతికి వచ్చిన చెరుకు పంటను గుర్తుతెలియని దుండగులు అగ్గిపెట్టడం వల్ల కాలిపోయిందని తెలిపారు. దీనివల్ల భారీ నష్టం వాటిల్లందని ప్రభుత్వం తనని ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి చెరుకు తోట రైతు హరిజన కంబగిరి రాముడిని పరామర్శించి ఓదార్చారు. నష్టపోయిన రైతుకు అండగా ఉంటామని తెలియజేశారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు...



**నమస్తే హైదరాబాద్ :** ది. 07 06-2025న మోతె మండలం అన్నారిగూడెం గ్రామానికి చెందిన మాధగాని పరమేష్ %ం/శీ% రాములు కొద్దీ రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతున్న చిన్న నాటి స్నేహితుడికి 2000-2001 సం!! పదో తరగతి బ్యాచ్ స్నేహితులు విషయం తెలుసుకొని అందరూ కలిసి ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి ఒక 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్ధికసాయం చేసి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు తోడు నిలిచిన స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుదాం.

అమరావతి: కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. ఇవాళ(శనివారం) తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## కీర్తిశేషులు కోరిపెల్లి వెంకటమ్మ కి నివాళులర్పించిన కీసర సంతోష్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** మోతె మండలం రాఘవాపురం గ్రామనికి చెందిన ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొరిపెల్లి విక్రమ్ గారి తల్లి స్వర్గీయ కొరిపెల్లి వెంకటమ్మ గారి దశ దిన కర్మలో పాల్గోని వారి చిత్ర పటానికి పులు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం... మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి ,మండలంలో 2.20 కోట్ల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మించిన నూతన బిటి రోడ్డును దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తో కలిసి ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొండ దిగువ భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి జరిగిన భూమి పూజా కార్యకామానికి హాజరయ్యారు. అనంతరం కొండ పైన నూతనంగా నిర్మించిన అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు.

ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ అధికారులతో కలిసి సమీక్షించారు.మాలకొండ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు , అన్నదాన సత్రంలో నాణ్యమైన భోజనాన్ని అందించేలా చూడాలని అన్నదానం నాణ్యతలో పొరపాట్లు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు తెలియజేశారు. కొండపై అందుతున్న సదుపాయాల గురించి భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అక్కడే భక్తులతో కలిసి వారి తోపాటు దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ భోజనం చేశారు.అన్నదాన సత్రంలో ప్రస్తుతం ఒకేసారి 300 మంది భక్తులు భోజనం చేసే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారని త్వరలో ఒకేసారి 1000 మంది భక్తులు భోజనం చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చర్యలను చేపడతామనితెలియజేశారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి కొండపైకి వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖచ్చితంగా రెండో ఘాట్ రోడ్ నిర్మాణాన్ని నిర్మిస్తామని తెలియజేశారు.

ముందుగాఆలయానికి వచ్చిన ఇరువురుకువేద పండితులు ఆలయ అధికారులు పూర్ణకుంభం, మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం వేద పండితులను వారికి తీర్థప్రసాదాల అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి , మాలకొండ ఆలయ ఈవో సాగర్ బాబు అంకమ్మ తల్లి దేవస్థానం ఈవో కార్తీక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఒంగోలు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కరరావు పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కొడాలి కోటేశ్వరరావు, అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, కూనం నరేంద్ర, గడ్డం మాలకొండయ్య, కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోంపల్లి మనోహర్, అడపా రంగయ్య, వలేటి నరసింహ చుండూరి శ్రీనివాసరావు ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ. కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవ, కామినేని అశోక్, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరు శైలజ, జొన్నలగడ్డ రమణమ్మ, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్ పిల్లల చదువు కోసం డ్వాక్రా మహిళలకు భరోసా



**నమస్తే హైదరాబాద్ :** ,డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు భరోసానిచ్చేలా కూటమి ప్రభుత్వం మరో కొత్త పథకానికి రూపకల్పన చేసింది. వారి విద్యా వికాసానికి తోడ్పడేందుకు 4% వడ్డీకే (35 పైసలు) రుణాలు అందించాలని నిర్ణయించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10వేల నుంచి గరిష్ఠంగా రూ. లక్ష వరకు రుణం అందించనున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా ఈ పథకానికి నామకరణం చేస్తూ అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు వర్తింప చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ‘ చేతులమీదుగా త్వరలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు కసరత్తు పూర్తి చేశారు.స్త్రీనిధి నుంచి రుణంగా తీసుకునే మొత్తాన్ని పిల్లల చదువుకే వినియోగించాలి. వారి ఫీజు చెల్లింపులు, పుస్తకాలు,యూనిఫాం, ఇతర వాటి కొనుగోలుకు వెచ్చించవచ్చు.సాంకేతిక విద్యలో అవసరాలకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. నివాస ప్రాంతం నుంచి దూరంగా ఉండేపాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ల కొనుగోలుకు అనుమతిస్తారు. అయితే ఎందుకోసం వినియోగించామో సంబంధిత రసీదును స్త్రీనిధి అధికారులకు అందించాలి.

రుణ మొత్తాన్నివాయిదాల రూపంలో చెల్లించాలి. తీసుకున్న మొత్తానికి అనుగుణంగా కనిష్ఠంగా 24 నెలల నుంచి గరిష్ఠంగా 36 నెలల వరకు చెల్లించే వెసులుబాటు కల్పిస్తారు. ఏడాదికిరూ.200 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళిక రూపొందించారు.

# ఇక ప్రతి ఏడాదీ డీఎస్సీ నోటిఫికేషన్: మంత్రి లోకేష్

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగులకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఇకపై యేటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం (జూన్ 6) ఉండవల్లిలోని ఆయన నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌లపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే చరిత్రలో తొలిసారి అత్యధికంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. డీఎస్సీ మొదటి రోజు పరీక్షలు ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ప్రశాంతంగా జరిగాయని అన్నారు. తొలిరోజు మొదటి విడతకు 88 శాతం, మధ్యాహ్నం విడతకు 86 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మిగతా పరీక్షలు కూడా సజావుగా జరిగేటట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో మోడల్ విద్య తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, ఉపాధ్యాయుల బదిలీలు సైతం పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు.మంత్రి లోకేష్ ఇంకా ఈ విధంగా మాట్లాడారు. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో దేశంలోని మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీ ఉండబోతుందని అన్నారు. వందశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని త్వరలోన చేపడామన్నారు. ఇంకా రాష్ట్రంలో 15 నుంచి 59 ఏళ్ల వయసున్న వారిలో దాదాపు 81 లక్షల మంది నిరక్షరాస్యులుగా ఉన్నట్లు తెలిపారు. వయోజన విద్య కోసం ఇకపై మిషన్ మోడ్‌లో ప్రభుత్వం పనిచేయనున్నట్లు తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మార్చిలో 3.95 లక్షల మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వహించగా.. వారిలో 3.53 లక్షల మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. స్కిల యాప్‌ను ఉన్నతీకరించి, పోర్టల్‌లో అభ్యర్థుల నమోదు, శిక్షణ, సామర్థ్య పరీక్ష, సర్టిఫికేషన్‌తోపాటు ఉద్యోగ ఖాళీల వివరాలను పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం కేంద్రాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని అన్నారు. నైపుణ్య శిక్షణ అందించి ఇప్పటి వరకు 77,703 మందికి ఉద్యోగాలు కల్పించిట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈఓ గణేష్‌కుమార్ మంత్రికి వివరించారు. నైపుణ్యం యాప్ ద్వారా 6,83,052 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 6,45,163 మందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.

# రావినూతలలో పర్యటించిన బిసి సెల్ అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ :**

రావినూతల గ్రామంలో వైయస్సార్ పార్టీ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గోలి రమణబాబు శనివారం పర్యటించారు. గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కేమ కనకయ్య కోడలు మృతి చెందిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి ఆమెకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అధైర్య పడవద్దని నిబ్బరంగా ఉండాలని రమణ బాబు సూచించారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు రవణ బాబు తెలియజేశారు. అనంతరం కొద్దిగా సేపు కార్యకర్తలతో మాట్లాడారు.

# ఫ్రెండ్లీ పోలీస్ హుజూర్ నగర్ ఎస్ ఐ జి ముత్తయ్య




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం మిర్యాలగూడెం రోడ్లో మిల్లులు వద్ద శనివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు రోడ్ పక్కనే ఉన్న పెద్ద చెట్టు విరిగి రోడ్ మీద పడగా వాహనదారులకు ఇబ్బంది అయ్యి ప్రమాదాలు జరిగే సూచన ఉండటంతో హుజూర్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్య కు సమాచారం అందగానే తక్షణమే ఇతర అధికార సిబ్బందితో కలిసి వెళ్ళి స్వయంగా వారే చెట్టుని పక్కకి తీసి సమస్యని పరిష్కరించడం జరిగినది.. తెలంగాణ ఫ్రెండ్లీ పోలీస్ అనడానికి ఇదొక నిదర్శనం అని వాహన చోదకులు పలువురు ప్రసంసించారు

# ఏఐజీ హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం.. చెలరేగిన మంటలు

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, జూన్ 7: నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈరోజు (శనివారం) స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళు _న్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈరోజు ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు.

# సినిమా



# దీన్ని చూసి పిచ్చి మొక్క అనుకునేరు..



తిప్ప తీగ ప్రకృతి ఇచ్చిన శక్తివంతమైన ఔషధ మొక్కలలో ఒకటి. గతంలో కరోనా వచ్చినప్పుడు, దాని రసం తాగడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని చెప్పడంతో అందరూ ఇళ్లల్లో దీనిని ఉపయోగించడం ప్రారంభించారు. ఆ తర్వాతే చాలా మందికి దీని గురించి తెలిసింది. దీంతో తమ ఇళ్లలో దీనిని పెంచడం, ఉపయోగించడం ప్రారంభించారు. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. దీనిని వినియోగించే ముందు ఇది ఏ ఆరోగ్య సమస్యలకు మంచిదో తెలుసుకోవడం ముఖ్యం. తిప్ప తీగ ఆకు రసం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. పోషకాలను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా తిప్ప తీగ మధుమేహం, చర్మ వ్యాధులు, కీళ్ల వ్యాధులు, అల్సర్లు, జ్వరం వంటి ఇతర ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

తిప్ప తీగ ఆరోగ్య ప్రయోజనాలు ఈ తీగ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. తరచుగా వచ్చే దగ్గు, జలుబు, శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయపడుతుంది. తిప్ప తీగ ఆకులను తీసుకోవడం వల్ల ఆస్తమా నయం అవుతుంది. ఇది ఛాతీ బిగుతు, దగ్గు, గురక వంటి లక్షణాలను తగ్గిస్తుంది. తిప్ప తీగ ఆకులను చూర్ణం చేసి బెల్లం కలిపి తీసుకుంటే, మలబద్ధకం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా చాలా మంచిది. దీని రసం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుందని, వివిధ వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. కానీ ఇప్పటికే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం దీనిని తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# ఉద్యోగం పోగొట్టుకున్న తర్వాత కూడా ప్రభుత్వం జీతం చెల్లిస్తుంది!




ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు.

ఉద్యోగం పోయినా ఆదాయం వస్తుంది:నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు 'నిరుద్యోగ భత్యం', అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది.ఎంత జీతం వస్తుంది? ఈ పథకం కింద నిరుద్యోగికి అతని మునుపటి జీతం ఆధారంగా 62.4% వరకు మొత్తం లభిస్తుంది. అంటే, మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ. లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపు రూ. 62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.

పరిస్థితులు ఏమిటి? ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి.

అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు.ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి.ఈ ప్రయోజనం ఎంతకాలం అందుబాటులో ఉంటుంది?నార్వే ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని 2 సంవత్సరాల పాటు అందిస్తుంది. కానీ అది ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయే ముందు ఎంత కాలం, ఎంత ఆదాయం సంపాదించాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. అలాగే, నిరుద్యోగ భృతి పొందుతున్న వ్యక్తి కొత్త ఉద్యోగం కోసం నిజంగా ప్రయత్నిస్తున్నారని నిరూపించడానికి ఉద్యోగ కోసం వెతుకున్న ఆధారాలు, ఇంటర్వ్యూల గురించి సమాచారాన్ని కాలానుగుణంగా అందించాల్సి ఉంటుంది.నార్వేజియన్ వ్యవస్థ ఎందుకు ప్రత్యేకమైనది?నార్వే ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నిస్తారు. అలాగే వ్యవస్థపై వారి నమ్మకం చెక్కుచెదరకుండా ఉంటుంది.

# కన్నప్ప సినిమా పై బ్రాహ్మణ సంఘాలు ఆగ్రహం..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఒక భారీ పాన్-ఇండియా సినిమా కన్నప్ప. ఈ చిత్రం హిందూ పురాణాల్లోని శివ భక్తుడైన కన్నప్ప జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతుంది. ఇప్పటికే రెబల్ స్టార్ కృష్ణం రాజు కన్నప్ప సినిమా చేసి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మంచు విష్ణు మరోసారి కన్నప్ప సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు.  ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు, 'మహాభారతం' కు దర్శకత్వం వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ముఖేష్. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై డాక్టర్ మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నప్ప పాన్-ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం) విడుదల కానుంది.

ఇక ఈ సినిమాలో అతిథి పాత్రలలో ప్రభాస్ (రుద్ర), అక్షయ్ కుమార్ (శివుడు), కాజల్ అగర్వాల్ (పార్వతి), మోహన్ లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, ప్రీతి ముకుందన్ (కథానాయిక), మధుబాల, బ్రహ్మానందం, రఘు బాబు తదితరులు నటిస్తున్నారు. సినిమా ఎక్కువ భాగం న్యూజిలాండ్‌లో చిత్రీకరించబడింది, 90 రోజుల మొదటి షెడ్యూల్ అక్కడ జరిగింది. 800 మంది సిబ్బందితో, 8 కంటైనర్ల మెటీరియల్‌తో భారీ స్థాయిలో షూటింగ్ జరిగింది. ఇప్పటికే ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కున్న మూవీ టీమ్ ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకుంది.

కన్నప్ప సినిమాలో బ్రహ్మానందం, సప్తగిరి పోషించిన 'పిలక', 'గిలక' పాత్రల పేర్లపై బ్రాహ్మణ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పాత్రలు బ్రాహ్మణ సమాజాన్ని కించపరుస్తున్నాయని, సనాతన ధర్మాన్ని అవమానించే విధంగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. గుంటూరులో జరగనున్న సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌ను అడ్డుకుంటామని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు శ్రీధర్ హెచ్చరించారు, అలాగే పిలక, గిలక పాత్రలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. దీని పై మూవీ టీమ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# 'శ్రేయస్ అయ్యర్ అంటే పిచ్చి ప్రేమ..




భారత క్రికెట్ స్టార్ శ్రేయాస్ అయ్యర్ మైదానంలో తన బ్యాటింగ్, కెప్టెన్సీతో అదరగొడుతున్నాడు. తాజాగా ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా జట్టును ఫైనల్ చేర్చి, తన నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నాడు. అయితే, మైదానం వెలుపల కూడా శ్రేయాస్ వార్తల్లో నిలుస్తున్నాడు. బాలీవుడ్ నటి, బిగ్ బాస్ 18 కంటెస్టెంట్ అయిన ఎడిన్ రోజ్, శ్రేయాస్ అయ్యర్‌పై తనకున్న ప్రేమను బహిరంగంగా వ్యక్తం చేస్తూ "బిగ్ స్టేట్‌మెంట్" ఇవ్వడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

ఎడిన్ రోజ్ ఎవరు?ఎడిన్ రోజ్ దుబాయ్‌కు చెందిన ఒక సంపన్న కుటుంబం నుంచి వచ్చిన నటి, మోడల్. ఆమె నటనపై ఆసక్తితో దుబాయ్ నుంచి ఇండియాకు వచ్చి తన కెరీర్‌ను ప్రారంభించింది. తెలుగులో రవితేజ నటించిన 'రావణాసుర' సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ చేసి ప్రేక్షకులకు పరిచయమైంది. హిందీ బిగ్ బాస్ 18లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చి మరింత పాపులర్ అయ్యింది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఎడిన్ రోజ్, తన హాట్ ఫోటోలు, వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు.

శ్రేయాస్ అయ్యర్‌పై ఎడిన్ రోజ్ "బిగ్ స్టేట్‌మెంట్".. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఎడిన్ రోజ్ మాట్లాడుతూ, తాను శ్రేయాస్ అయ్యర్‌ను పిచ్చిగా ప్రేమిస్తున్నానని, అతన్ని పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నానని సంచలన వ్యాఖ్యలు చేసింది. "శ్రేయాస్ అయ్యర్ అంటే నాకు చాలా ఇష్టం. నా మనసులో అతన్ని ఇప్పటికే నా భర్తగా భావిస్తున్నాను" అని ఆమె చెప్పింది. అంతేకాకుండా, ఆమె తనను తాను శ్రేయాస్ అయ్యర్ ఇద్దరు పిల్లలకు తల్లిగా కూడా ఊహించుకుందని చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..